
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ఇందిరాగాంధీ జయంతి..నేతల నివాళులు

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 107వ జయంతిని నిర్వహించారు. మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఇందిర దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఇందిరాగాంధీ పంచవర్ష ప్రణాళికలు, బ్యాంకుల జాతీయీకరణ, భూముల పంపిణీ, గరిబీహటావో నినాదంతో పేదలకు అండగా నిలబడి సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆహ్లాదం... ఆనందం..!


**-అక్కమ్మ ఒడిలో ప్రకృతి అందాలు**

**-పిక్నిక్ కేంద్రంగా కనువిందు చేస్తున్న వైనం**

**-టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకు మొర**



సముద్రాన్ని తలపిస్తున్న అక్కమ్మ చెరువు



పిక్నిక్ కేంద్రంగా కనువిందు చేస్తున్న వైనం

**నందిగామ నవంబరు 19 ప్రభాతవార్త :** చుట్టూరా కొండలు.. క్రింద పచ్చని వ్యవసాయ పంట పొలాలు.. పక్కనే సముద్రాన్ని తలపించే విశాలమైన అక్కమ్మ చెరువు.. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలు సందర్శకులను కనువిందు చేస్తాయి. నందిగామ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సప్పగూడలో ఉన్న వెంకటగిరి కొండ పిక్నిక్ ప్రదేశంగా గుర్తించ బడింది. ప్రకృతి కొండల్లో.. పురాతన విగ్రహాలు వెంకటగిరి కొండ గా పిలువబడే ఈ కొండపై వెంకటేశ్వరుని, శివునికి సంబంధించిన విగ్రహాలు ఉండేవని కాలక్రమేణా అంతరించినట్లు పెద్దలు చెబుతారు. కొండపై ఉన్న మహా శివలింగం ప్రతి ఏడాది మహాశివరాత్రి రోజున ఓంకార నాదంతో భక్తుల పూజలతో జాతరను తలపించి సందడి సందడిగా మారుతుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగానే వస్తుంది. అక్కమ్మ దేవత చరిత్ర సజీవం.. ఈ ప్రదేశంలో గొర్ల కాపర్లు అక్కమ్మ ..అక్కమ్మ..కూ అంటే పలికేదని పూర్వీకులు చెబుతారు. చెరువుకు ఆనుకొని ఉన్న కొండకు అక్కమ్మ దేవత ఏడు బొట్లు పెట్టిన ఆనవాళ్లు, గొర్ల కాపరుల జకుముక రాయి సజీవ సాక్షాలుగా మిగిలాయి. ఇప్పటికీ ఊదితే వేలాడుతుంది.. కానీ పీకితే వెళ్లదు అంతటి మహిమాన్వితమైన చరిత్ర దాగి ఉంది. నోటిఫైడ్ చెరువు... ప్రకృతి అందాలతో అలలారుతున్న వెంకటగిరి కొండకు ఆనుకొని నర్సప్ప గూడ, తీగపూర్, జంగోనిగూడ, అంతిరెడ్డి గూడ గ్రామాలకు ఆనుకొని అక్కమ్మ చెరువు సముద్రాన్ని తలపిస్తుంది. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురవడంతో అక్కమ్మ చెరువు అలుగు పారింది. ఈ చెరువుపై ఎంతోమంది మత్స్య కార్మికులు ఉపాధి పొందుతున్నారు. చెరువు ఆయకట్టు ద్వారా ఎంతోమంది వ్యవసాయ రైతులు పంటలు సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారు. టూరిజం హబ్‌గా మార్చాలి. చుట్టుపక్కల గ్రామాల వారికి సండే రోజున పిక్నిక్ ప్రదేశంగా గుర్తించబడిన నర్సప్పగూడ వెంకటగిరి ప్రదేశాన్ని టూరిజం హబ్‌గా మార్చాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను, మాజీ ఎంపిపిఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ ప్రముఖులకు, అధికారులకు మొర పెట్టుకున్నారు. విశాలంగా ఉన్న అక్కమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి..అన్ని మౌలిక సదుపాయాలతో వెంకటగిరి కొండను చేరుకునేలా వసతులు కల్పించాలని కోరుతున్నారు. అలాచేస్తే కొండపై ఆధ్యాత్మిక వాతావరణం, కొండ చుట్టూ అందాలను చూసి మురిసిపోని వారు ఉండరంటే అతిశయోక్తిలేదు.

# ప్రాథమిక కేంద్రాల్లోనే ప్రసవాలు

**-కలెక్టర్ ప్రతీక్‌జైన్**



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**నవాబుపేట నవంబరు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు నిర్వహించేలా చూడాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. భవనానికి చేస్తున్న మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ 25 వరకు పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. జిల్లాలో 25 ప్రాథమిక కేంద్రాల్లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గర్భిణి మహిళలను ప్రోత్సహించి ప్రసవాలు స్థానికంగా నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. వైద్యులు నిర్దేశించిన విధులను విధిగా నిర్వర్తించాలని ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని అన్నారు. మండల ఆరోగ్య కేంద్రం ఆదర్శంగా నిలిచేందుకు సిబ్బంది కృషిచేయాలని పిలుపునిచ్చారు. చికిత్సకోసం వచ్చిన వృద్ధురాలిని గమనించిన ఆయన ఆమె వద్దకు వెళ్ళి అప్యాయంగా తలపై చేయివేసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి వృద్ధుల పట్ల రెట్టింపు శ్రద్ధతో వారికి వైద్యసేవలందించాలని సూచించారు. ప్రజలకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, ఫుడ్ పాయిజన్, తదితర వ్యాధుల ప్రభావంపై కూడా ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విధిగా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలుచేసి వైద్యం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్, ఎఎంసి తదితర రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా బాలికల పాఠశాలను సంధర్శించారు. తరగతి గదులకు వెళ్ళి విద్యార్థినులతో మాట్లాడారు. చదువు, ఆరోగ్యం, కంటి సమస్యలు, తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పడక గదులు సరిపోవడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎండిహెచ్‌ఓ వెంకటరమణ, తహశీల్దార్ జయరాం, ఎంపిడిఓ అనురాధ, స్థానిక వైద్యాధికారి రోహిత్, తదుతరులు పాల్గొన్నారు.

## దివాలా తీస్తున్న డాక్యుమెంట్ రైటర్లు



ఖాళీగా దర్శనమిస్తున్న డాక్యుమెంట్ రైటర్ కేంద్రం

**నవాబుపేట నవంబర్ 19 ప్రభాతవార్త:** దక్షిణ భాగం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై రోజుకోమాట వినిపించడం, సరైన అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ప్రకటించకపోవడంతో మండల ంలో రియల్ భూం మందగమనంలోపడింది. పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిలిచిపోయింది. దీంతో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు దివాలా తీస్తున్నారు. దమ్మిడి ఆదాయం లేక డాక్యుమెంట్ కేంద్రాలు వెలవెలపోయాయి. గతంలో రియల్ వ్యాపారులతో కళకళలాడే ఈ కేంద్రాలు రిజిస్ట్రేషన్లు లేక బోసిపోయాయి. గతంలో రోజుకు 20 నుండి 25 వరకు రిజిస్ట్రేషన్లు అయ్యేవి. ఈ నేపథ్యంలో వారందరికీ చేతినిండా పని కలిగేది. నేడు ఆ పరిస్థితులకు భిన్నంగా మారింది. దక్షిణ భాగం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మండలంలోని మాదిరెడ్డిపల్లి, వట్టిమీనపల్లి, పులుమామిడి, నారేగూడ, పూలపల్లి గ్రామాల రెవెన్యూ పరిధి నుండి అలైన్‌మెంట్ జరి గిందని సర్వే పనులు కూడా నిర్వహించారు. కొం దరు రైతులు సర్వేను అడ్డుకోవడంతో అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఇటీవల కొడంగల్ లగచర్ల ఘటన కూడా చోటుచేసుకోవడంతో సర్వే పై ఎలాంటి ముందడుగు పడలేదు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై మాట్లాడిన నేపథ్యంలో దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు ప్రకటించడంతో కొంత ఊరట లభిస్తుందని పలువురు భావిస్తున్నారు. ఉత్తర భాగం నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలువనున్నట్లు కూడా వెల్లడించడంతో మండ లంలో రియల్ ఎస్టేట్ కదలికలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆశాభావంతో రియల్ వ్యాపా రులు ఉన్నారు. ఇప్పటికే ఆర్థికపరమైన ఇబ్బం దుల్లో ఉన్నారని అవసరాలకు అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని పనులు చక్కబెట్టుకుంటు న్నారని కొందరు చెబుతున్నారు. అన్ని రకాల లావాదేవీలపై ప్రభావం చూపే రియల్ రంగం మందగమనంలో సాగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంతోనే రియల్ వ్యాపారం ఆధారపడి ఉన్నదని పలువురు భావిస్తున్నారు.

## పలు గ్రామాలను సందర్శించిన ఎంపిడిఓ

**పరిగి రూరల్, నవంబరు 19, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం, వరల్డ్ టాయిలెట్ డే-2024లో భాగంగా పరిగి మండలంలోని సయ్యద్ పల్లి, రాపోల్, ఖుదా వందాపూర్ గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎ కరీం సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా పంచాయతీలలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు టాయిలెట్స్ వాడుకోవాలని ప్రజలందరికీ, మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లు వాడాలని తెలిపారు. మరుగుదొడ్డి లేని వాళ్ళకి కొత్తగా మంజూరు చేశామని తెలిపారు. ఇంకుడు గుంతలు లేకుంటే వాటిని నిర్మించుకోవాలని తెలిపారు.



రాపోల్ గ్రామంలో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

## అదుపు తప్పిన స్కూల్ బస్సు

**కీసర, నవంబరు 19, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందన్‌పల్లి గ్రామంలో అదుపు తప్పి స్కూల్ బస్సు చెట్టును ఢీ కొట్టిన సంఘటన మంగళవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం చీర్యాల చౌరస్తాలో గల డివెన్ గ్రెస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులను డ్రైవర్ రాజు కుందన్‌పల్లి గ్రామంలో విద్యార్థులను ఎక్కించుకుని చీర్యాల చౌరస్తా వద్ద గల పాఠశాలకు వస్తుండగా కుందన్‌పల్లి చౌరస్తా సమీపం దగ్గరికి రాగానే శ్రీ సాయిరాం రియల్ ఎస్టేట్ వద్దకు రాగానే ప్రక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది.కాగా విద్యార్థులకు పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విద్యార్థులకు స్వల్ప గాయాలు అవ్వడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్‌టిఏ అధికారులు ఎప్పటికప్పుడు స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌లను,డ్రైవర్‌ల లైసెన్స్‌లను తనిఖీ చేయాలని కౌన్సిలర్ వరగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ సమగ్ర సర్వేకు సహకరించాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయం, సమగ్ర కుటుంబసర్వేను మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర సమాచారసేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించి వారి అవసరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేకు సహకరించాలని, ఎలాంటి అపోహలకు తావివ్వకూడదని అన్నారు. ఈ సమగ్ర ఇంటింటిసర్వేలో ఏ కుటుంబాన్ని విడిచి పెట్టవద్దని కుటుంబ వివరాల సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లకు ఆదేశించారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్‌ని సర్వే విధానం అడిగి తెలుసుకున్నారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి, ఎన్యుమరేటర్‌కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## సిద్ధులూరు పాఠశాలలో నమూనా ఎన్నికలు

**వికారాబాద్ రూరల్, నవంబరు 19, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగించుటకు విద్యార్థులచే పాఠశాలలో నమూనాఎన్నికలు మంగళవారం నిర్వహించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు కె.ఆంజనేయులు, ఎం.మీనాకుమారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వినోద్‌కుమార్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. ఇందులో 5గురు విద్యార్థులు పోటీచేయగా అంజన్‌కుమార్ అనే పదవతరగతి విద్యార్థి 40 ఓట్లతో విజయం సాధించి పాఠశాల ప్రతినిధిగా నిలిచాడు. రవళి అనే పదవతరగతి విద్యార్థిని 30 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఇవి పాఠశాలలో నిజమైన ఎన్నికలను తలపించాయి. వీటిలో ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు ఉపయోగించి ఎన్నికలు నిర్వహించారు.

## రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబర్ 19, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ సంబంధమైన పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుపై జిల్లా స్థాయి రైతు అవగాహన సదస్సు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ, ఇకోపామ్ ఆయిల్ అండ్ ఫట్స్ ప్రైవేట్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు మీద అవగాహన కల్పించారు. ఔత్సాహికులైన రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరై మాట్లాడారు. ఇన్ని పథకాలు, సబ్సిడీలు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందు ముందు ఫ్యాక్టరీ నిర్మాణం, కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన జిల్లా అధికారి ఎం.ఏ.సత్తార్ ఆయిల్ పామ్ సాగు గురించి వివరంగా చెప్పారు. ఆయిల్ పామ్ పంటకు నేల, నీరు, పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా నేల రకాలు, గురించి రైతులకు వివరించారు. పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ఇండోనేషియాలో వర్షపాతం భారత దేశ వర్షపాతం కంటే రెండున్నర రెట్లు ఎక్కువున్నప్పటికి భారత దేశం లో ఆయిల్ పామ్ మంచి పెరుగుదల చూపిస్తుందని అన్నారు. 3-5 సంవత్సరాల్లో మంచి ఆదాయాన్ని ఇస్తుందని చెప్పారు. ఇండోనేషియా రైతులు ఈ పంట వల్ల ధనవంతులుగా మారారని చెప్పుకొచ్చారు. భారతదేశంలో కూడా సాధ్యమవుతుందన్నారు. ఇక్కడి రైతులు ఆయిల్ పామ్‌తో పాటు అంతరపంటలు వేసి ఇంకా ఎక్కువ లాభాలు సాధిస్తున్నారని చెప్పారు. కన్సల్టెంట్, ఎకోపామ్ ఆయిల్ ఖీ ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ రంగనాయకులు మాట్లాడుతూ, ఈ పంటకు దొంగల బెడద, కోతుల బెడద, దళారీల బెడద ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలల ు కంపెనీకొనుగోలు చేయాలని చెప్పారు. సాంకేతిక సహాయం అందించే సిబ్బంది కంపెనీ తరఫున ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, ఎకోపాం ఆయిల్ పామ్ ఆయిల్, ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు



కళాయాత్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డిలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవం-2024 కార్యక్రమాన్ని కళాయాత్ర (కళాకారుల) వాహనాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కళాయాత్ర వాహనాలను వారు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగ ప్రజాపాలనా-ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగ గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కళాకారులు పాటల ద్వారా వివరించటం జరుగుతుందన్నారు. కళాకారులు రెండు బృందాలు రెండు వాహనాల్లో డివిజన్ వారీగ ఒక్కొక్క వాహనం కళాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి డిసెంబరు 7వ తేదీ వరకు ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు కళాయాత్ర ద్వారా ప్రతి రోజు ఆరు గ్రామాల్లో సాంస్కృతిక కళాకారులు పాటల ద్వారా సంక్షేమ పథకాలను ప్రచారం చేయటం, ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

**-మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

**ఇబ్రహీంపట్నం, నవంబరు 19, ప్రభాతవార్త:** ఎలిమినేడు భూ నిర్వాసితులకు పార్టీలకతీతంగా అండగా ఉంటామని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం ఎలిమినేడులో భూబాధిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎలిమినేడు భూబాధ్యుల సంఘ అధ్యక్షులు బుస శ్రీకాంత్ రైతులపక్షాన భూసేకరణలో జరిగిన అక్రమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్యగౌడ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏరోస్పేస్ పార్కు కోసం టిజిఐఐసి సేకరించిన భూములకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. మంగళవారం ఎలిమినేడులో భూబాధిత రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా రైతుల పక్షాన భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు బుస శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఎలిమినేడు గ్రామ పరిధిలోని సర్వే నెం. 166, 420, 492, 512లలో 671.29 ఎకరాలపై 504 మంది పేదలకు అస్సైన్మెంట్ పట్టాలిచ్చారని తెలిపారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం టిఎస్ఐఐసి ద్వారా ఏరోస్పేస్ పార్కుకోసం భూసేకరణకు పూనుకుని 57129 ఎకరాలకు సంబంధించి 481 మంది రైతులనుండి భూసేరకణ చేయాలని నిర్ణయించి 2018లో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎకరాకు రూ.12 లక్షల చొప్పున పరిహారం ప్రకటించినప్పుడు 2019లో కొందరు రైతులు మాత్రమే పరిహారం పొందారని, మరికొందరు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి భూములు ఇవ్వలేదని తెలిపారు. అంతేగాక తమకు ఉన్న పట్టాభూమికంటే తక్కువ విస్తీర్ణం చూపించి పరిహారం ఇవ్వాలని చూస్తున్నారన్నారు. గ్రామంలోని రైతులు హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అంతేగాక తమకు ఆర్‌అండ్‌ఆర్ (పునరావాసంపునర్నిర్మాణం) ప్యాకేజీ ఇవ్వాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ రైతుల పక్షాన మాట్లాడుతూ.. ఎలిమినేడులో ఎకరా భూమికి రూ.3.5 కోట్లు పలుకుతుందని కానీ ప్రభుత్వం రైతులకు కేవలం రూ.12 లక్షలే ఇవ్వజూపడం సరైంది కాదన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇవ్వాలని, లేదంటే 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. భూములు కోల్పోతున్న కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, హెచ్‌ఎండిఏ అవుట్ వేసి ప్రతి కుటుంబానికి 266 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, లచ్చిరెడ్డి, అంజయ్యయాదవ్, భోజిరెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మంకాల శేఖర్ రెడ్డి, భూనిర్వాసితుల సంఘం నుండి మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి, మంద కుమార్, కొట్టముల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో ఘనంగా శతచండీ హోమం

**కడ్తాల్, నవంబరు 19, ప్రభాతవార్త:** మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీకమాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో శతచండీహోమం, విశేషపూజలు, కార్తీకదీపోత్సవాలను నియమనిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో గావించారు. శతచండీహోమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాన్ని కొబ్బరి, మామిడాకులు, వివిధరకాల పూలు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అమ్మవారిని అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లుచేశారు. భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహలత, తహసీల్దార్ జ్యోతి, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మమ్మ, పద్మశ్రీ, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్, యాట నరసింహ, గీత, ఉపప్రధాన అర్చకులు మాదరం యాదగిరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలి : నాగపూర్ణ



నార్సింగి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు నార్సింగి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గండిపేటలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నాగపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పతకాలను ఈ సర్వే వివరాల ఆధారంగానే వర్తింపచేస్తారని పేర్కొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్యూమరేటర్లు ప్రతీ ఇంటిని వదులకుండా సర్వే చేయాలని, కుటుంబ సభ్యుల వివరాలన్నింటిని నమోదు చేయాలని సూచించారు. మీరు చేసే సర్వే ఆధారంగానే పేదలకు మేలు జరుగుతుందని, పక్కా సమాచారంను నమోదు చేయాలని తెలిపారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ అణారిన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, వారి అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతుందన్నారు. సీఏం రేవంత్‌రెడ్డి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు రేయింబవళ్లు కష్టపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గోపాల సునీతా గణేషన, వల్కె విజిత ప్రశాంత్ యాదవ్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి**



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేత చింతల రాంచంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సాగర్ సొసైటీలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రసాద్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఉన్న సరస్వతి విద్యామందిర్‌లో అర్హుల గుర్తింపు శిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు అమర్‌నాథ్, అట్లూరి రామకృష్ణ, వెంకటస్వామి, రాఘవరెడ్డి, శ్రావణ్, పందిర్ల ప్రసాద్, రామ్మోహన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇళ్లలోనే తడి,పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి

**- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ హైదర్షాకోట్‌లో తడి,పొడి చెత్త వేరు చేయాలంటూ ప్రజలకు బుట్టలు అందజేస్తున్న దృశ్యం

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రజలంతా ఇళ్లల్లోనే తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోలలో వేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ 5.వ,డివిజన్ వినాయకనగర్ కాలనీ, 6.వ,డివిజన్‌లోని పిఅండ్‌టీ కాలనీ, డిబ్లాక్‌లలో పర్యటించి తడి,పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు డబ్బాలో తడిచెత్త, నీలం రంగు డబ్బాలో పొడి చెత్త, హానికరపు చెత్తను ఎరుపు డబ్బాలలో వేయాలని సూచించారు. ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ చెత్త, నీరు నిలువ ఉంటుందో అక్కడే విష జ్వరాలను వ్యాప్తి చేసే దోమలు, ఈగలు వృద్ది చెంది మన ఆరోగ్యంను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. వ్యాధులు వచ్చిన తరువాత అవస్థలు పడేకన్నా ముందు జాగ్రత్తలు పాటించడం మంచిదని సూచించారు. స్వచ్ఛ మున్సిపల్ కార్పోరేషన్‌గా బండ్లగూడ జాగిర్‌ను నిలుపాలంటే ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని కమీషనర్ శరత్‌చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు కృష్ణ, లక్ష్మీనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునఃప్రతిష్ట పూజ



బొడ్రాయి పునఃప్రతిష్ట కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు

**హైదరాబాద్, నవంబర్ 19,ప్రభాతవార్త:**
అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట్ బొడ్రాయి (నాభిశిల) పునఃప్రతిష్ట పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గణపతి, నవగ్రహ, ధాన్యాది వాసం, ఫల,పుష్పదాతు, దూప, దాసి అదివాసాలు పూజలు జరిగాయి. ఈకార్యక్రమంలో అంబర్‌పేట్ దేవస్థాన సమితి అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి అర్జున్‌గౌడ్, కార్యదర్శి సుధాకర్, కార్యనిర్వాహాన కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, ఛీప్ అడ్వైజర్, కె.దుర్గా ప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైరనమన్ గడ్డం లక్ష్మణ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్‌గౌడ్, బొడ్రయి పున: నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రతినిధులు మోర రాములు, వి.మహేందర్‌రెడిడనపాల్గొన్నారు.

# ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులు



సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మైనంపల్లి



బోయిన్‌పల్లిలో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు



ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కూన శ్రీశైలం గౌడ్



అడ్డగుట్టలో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు ఎస్.యాదగిరి తదితరులు



ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

**కంటోన్మెంట్,నవంబర్ 19 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరీబి హటఓ నినాదం ఇచ్చి పేదలందరిని ఆదుకునేందుకు ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, డి.బి.దేవేందర్, ఎస్.వెంకటేశ్, చిర్రబోయిన వైష్ణవి, నాగినేని సరిత, సురవి శ్యాంసుందర్ రెడ్డి, చింతల వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి మధుకర్,మురళీ ముదిరాజ్, రంగ రవిందర్ గుప్త, నరేందర్, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ నగర్‌లో . . .**
ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ 2వ వార్డు ఇందిరమ్మ నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నేత శ్యామ్‌న్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**న్యూ బోయిన్‌పల్లిలో...**
దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధురాలు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు జంపనప్రతాప్ తెలిపారు. ఇందిరా గాంధీ 107 జయంతిని పురస్కరించుకొని న్యూ బోయిన్‌పల్లిలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. దేశానికి మొట్టమొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరిక్రిష్ణ, రియాజ్, లడ్డూ, కుమార్, రాజు, ముఖేశ్, చోటూ, వందన, పద్మ, లత, సోనీ తదితరులు పాల్గొన్నారు.

**వీరాంజనేయ ఆలయంలో...**
కార్తీక మాస ఆకాశ దీప మహోత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 6వ వార్డు సీతారామ్‌పురంలోని వీరాంజనేయ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, అయ్యప్ప స్వాములు, సంతోష్, సాయికిరణ్ గౌడ్, మహేశ్, స్వరూప, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుట్టలో..**
**అడ్డగుట్ట,నవంబర్ 19 ప్రభాతవార్త:** దేశానికి తొలి మహిళా ప్రధానిగా, ఉక్కుమహిళగా ఇందిరా గాంధీ పేరుగాంచిందని అడ్డగుట్ట వ్యవస్థాపక అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అడ్డగుట్టలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వి.అరుణ, ఎల్.స్వరూప, సాలమ్మ, లక్ష్మి, రాంచందర్, పి.యాదగిరి, సమ్మయ్య, సరోజా తదితరులు పాల్గొన్నారు.

**బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాంలో**
**నిజాంపేట్, నవంబర్ 19, ప్రభాతవార్త:** ప్రపంచ ఉక్కు మహిళగా పేరుగాంచిన ధీశాలి స్వర్గీయ ఇందిరా గాంధీ అని, సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన కొనసాగించారని, ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాంలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా. అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ల పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, ఎన్ ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

**ఓల్డ్‌అల్వాల్‌లో**
**అల్వాల్, నవంబరు 19 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు అల్వాల్‌లో ఘనంగా జరిగాయి. ఓల్డ్‌అల్వాల్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉక్కు మనిషిగా దేశ ప్రజలకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మైనంపల్లి తెలిపారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆమె ఆదర్శ ప్రాయురాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగేశ్వరరావు, సూర్య కిరణ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

**షాపూర్‌నగర్‌లో...**
**పేట్ బషీరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా, భారత రత్న, ఇందిరాగాంధి జయంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోని తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఇందిరాగాంధీ గొప్ప దార్శనికత కలిగిన నాయకురాలని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ బుచ్చిరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి జి ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బొబ్బరంగారావు, ఆరిఫ్, జి వరమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, చాంద్ పాషా, రమేష్ మంజూల్కర్, విజయ్ గుప్తా, కృష్ణ యాదవ్, గుమస్త మధుసూదన్, గౌరిశెట్టి శివ, షాకీర్, లాల్ మహమ్మద్, కే శంకర్, తోకల శ్రీను, మల్లం శ్రీను, జనార్ధన్, మోహన్ రావు, మక్బుల్ బాయ్, మురళి, వీరబాబు, అరుణ్, రఘు రెడ్డి, ఈ.ఆంజనేయులు ముదిరాజ్, గుబ్బల రమణ, సుబ్రహ్మణ్యం, బలరాం, పాటిల్, ప్రేమ్, రంగనాథ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శన




కార్యక్రమంలో పాల్గొన్న శృతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఐఏఎస్ రమేష్ కుమార్,సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్,నవంబరు 20 ప్రభాతవార్త :** ప్రపంచ హెరిటేజ్ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో శృతి ఫౌండేషన్ సహకారంతో భువనగిరి కోటపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.శృతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఐఏఎస్ రమేష్ కుమార్ ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటాక్ కన్వీనర్ అనురాధ రెడ్డి,సీనియర్ బిజెపి నాయకుల మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఘనశ్యాం కుసుమ్,ఆర్.బి.నాయక్,సాలార్‌జంగ్ మ్యూజియం అసిస్టెంట్ కమాండెంట్ వి.పి.మురళీధరన్,ఎస్.సజ్జన్ సింగ్,ఎస్,ఎస్.ప్రసాద్‌తో పాటు మ్యూజియం ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ ప్రత్యేక ప్రదర్శన 25వ తేదీ వరకు కొనసాగుతుందని మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ఘనశ్యామ్ కుసుమ్ తెలిపారు.

## పేదలకు సిఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే

**నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన దప్పు విజయలక్ష్మికి రూ.32.వేలు, కొమురయ్యకు రూ.60.వేలు, రామేశ్వరం అక్కమ్మకు రూ.60.వేలు, వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన రేఖకు రూ.32.వేల సీఏం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని, ఆపన్నహస్తం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సహకార సంఘం చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ, మాజీ ఎంపి పి తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు

## ముగిసిన సినిమాటిక్ ఎక్స్‌పో



సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న రమేష్ ప్రసాద్...

**హైదరాబాద్, నవంబర్ 19,ప్రభాతవార్త:**
సినిమా నైపుణ్యం మరియు సాంకేతిక ఆవిష్కరణల గురించి తెలియజేసేందుకు హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఏర్పాటుచేసిన సినిమాటిక్స్ ఎక్స్‌పో కార్యక్రమం ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాటిక్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన పలు రంగాల సాంకేతికతను తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీ రంగానికి విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలకు సినీ హీరో సుధీర్‌బాబు, పీజీ వింధా చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గ్రూప్స్ చైర్మన్ రమేష్ ప్రసాద్‌కు సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు. అనంతరం రెండు మిలియన్లకు పైగా ఆన్‌లైన్ ఓటింగ్‌తో ఫ్యాషన్, టెక్, ఫుడ్ వంటి 15 రంగాల్లో అసాధారణమైన కంటెంట్‌ను సృష్టించిన వారికి తెలుగు డీఎంఎఫ్ క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ సంస్థ అవార్డులను అందించింది. ఈ సందర్భంగా సుదీప్ ఛటర్జీ, సత్యాంశు సింగ్, ఇంద్రగంటి మోహన కృష్ణ వంటి ప్రముఖ వక్తలు.. స్టోరీ టెల్లింగ్, సినిమాటోగ్రఫీ మరియు సినిమాల్లో సాంకేతిక పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని సినీ దిగ్గజాలు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా, కె.కె. సెంథిల్ కుమార్ సహా పలువురు ప్రముఖల చేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమాటిక్స్ ఎక్స్‌పోకు అపూర్వ స్పందన వచ్చిందని భవిష్యత్‌లో తాము ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## త్రిపుర ల్యాండ్‌మార్క్ దౌర్జన్యం

**-అక్రమాలు వెలుగులోకి తెచ్చిన విలేకరిపై దాడి**




దుండిగల్ సిఐ సతీష్‌కు ఫిర్యాదు చేస్తున్న విలేకర్లు

**దుండిగల్, నవంబర్ 19 ప్రభాతవార్త:** అక్రమాలు వెలుగులోకి తెచ్చిన విలేకరులపై దాడికి పాల్పడిన త్రిపుర ల్యాండ్‌మార్క్ నిర్మాణ సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బాధిత విలేకర్లతో కలిసి దుండిగల్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపుర నిర్మాణం సంస్థ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుకున్న తహాసీల్దార్ సయ్యద్ మతీన్ తన సిబ్బంది, ఇరిగేషన్ అధికారులతో కలిసి సదరు ప్రాంతాలను పరిశీలించేందుకు వెళ్ళారు. అధికారుల సమాచారం మేరకు సదరు ప్రాంతానికి పలువురు విలేకర్లు వెళ్ళారు. అక్కడే ఉన్న యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన సంస్థపై వార్తలు రాస్తారా అంటూ తమ అనుచరులను పురమాయించడంతో వారు విలేకరి మద్దయ్యపై దాడి చేశారు. తహాసీల్దార్ సమక్షంలోనే విలేకర్లపై దాడులకు పాల్పడడం దారుణమని పేర్కొన్నారు. చెరువులను కుంటలను కబ్జా చేస్తూ, అక్రమణలను వెలుగులోకి తెచ్చిన విలేకర్లపై పక్కా ప్రణాళికతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి హేయమైన చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు రవిచందర్, కొలిపాక వెంకట్, సాయిబాబా, విలేకర్లు లింగస్వామి, రామక్రిష్ణా రెడ్డి, రాజేందర్, రాజు, రణదేవ్, పాష, సాయి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో ఆర్థిక స్థితిగతులు ప్రభుత్వానికి తెలుస్తాయి

**-డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



జీహెచ్‌ఎంసీ సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, నవంబర్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వం తీసుకొచ్చిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. డిసీ సుభాష్ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ చరిత్ర, సర్వే సిబ్బందితో వారు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వే చేసిన వివరాలను వారు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్వే కాని ప్రాంతాల్లో సర్వేను త్వరితగతిన పూర్తి చేసి అధికారులకు అప్పగించాలని డిప్యూటీ మేయర్ సూచించారు. సర్వేద్వార ఎవరు భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక స్థితి, ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి, వారి జీవన విదానం వంటి వివరాలు పభుత్వానికి తెలుస్తాయని వారు తెలిపారు.

## నేత్రపర్వంగా కిన్నెర సంప్రదాయ కళల ఉత్సవం




సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, ఓలేటి, ప్రభాకర్‌రావు, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 19 ప్రభాతవార్త :** కన్నతల్లినే మర్చిపోతూ గౌరవించలేని సమాజంలోనున్న ఈతరానికి మన ప్రాచీన శాస్త్రీయ కళలను మరిచిపోవడం వింతేమీకాదన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సంప్రదాయాలన్నింటికీ మూలమైందని జానపద సంస్కృతి అని, జానపదం మదినే కదిలించి కలిచివేస్తుందని, ఆ గొప్పదనం జానపద కళాకారుడికే దక్కుతుందన్నారు. కిన్నెర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.వి.నారాయణరావు శతజయంతి సంవత్సరం సందర్భంగా ఈ 4రోజుల సంప్రదాయ కళల ఉత్సవాన్ని ఆయనకు అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో భారతీయ ప్రాచీన కళలు తోలుబొమ్మలాట, బుర్రకథలు, జానపద నృత్యాలు, యక్షగానం, హరికథ కళలను ఉత్సవంలో ప్రదర్శిస్తున్నట్లు విశదీకరించారు. డా. ఓలేటి పార్వతీశం అధ్యక్షోపన్యాసంలో జానపదుల్లో ఉన్న ఎంతోమంది వీరుల ఆత్మత్యాగాల వల్లనే భారతదేశానికి స్వాతంత్ర్యం సాకారమైందని, జానపద కళాకారులది ప్రధానభూమిక అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ 47వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన 4రోజుల సంప్రదాయ కళల ఉత్సవం ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏపి, టీజీ, కర్ణాటక రాష్ట్రాల జీఎం ధారాసింగ్‌నాయక్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డా. ఆర్.ప్రభాకరరావు, వేదవతిప్రభాకర్ దంపతులు, మద్దాళి రఘురామ్, జీవన్, రఘు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కిన్నెర సంప్రదాయ కళల ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈనాటి కళాప్రదర్శనల్లో గుస్సాడి, కొమ్ముకోయ, జానపద సంగీత నృత్యం తదితర ప్రదర్శనలు అద్భుతంగా జరిగి హాజరైన అశేషప్రేక్షకులను అలరించి ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన క్రీడా పోటీలు



**అత్తాపూర్ నవంబరు19,ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు మరియు ఆటల పోటీలు రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ హాజరయ్యారు. ఏ పోటీలోనైనా గెలుపోటములు సహజం అని పోటీస్ఫూర్తితో పాల్గొనాలని పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థుల మధ్య స్నేహభావం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చక్కని ప్రతిభ ను కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని జెల్లా సత్యనారాయణ వివరించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ దీ. శివాజీ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మరియు ఆత్మ స్థైర్యం పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదు అని క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమనీ ప్రతిభను, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది చక్కని వేదిక అని డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ మరియు శిరిగితిగే పాలక మండలి సభ్యులు డాక్టర్ సి. నరేంద్రరెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తి, అంకితభావంతో క్రీడలలో పాల్గొనాలని ఆయన సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, మరియు సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయని ఆయన అన్నారు. యూనివర్సిటీ అబ్జర్వర్ మరియు ఫిజికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ రి. సురేష్ మాట్లాడుతూ సృజనాత్మకతను, ప్రతిభను కనబరిచేందుకు ఇది చక్కని అవకాశమని అన్నారు. ఈ క్రీడా పోటీలను వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ లో నిర్వహించడానికి అనుమతించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కి, విశ్వవిద్యాలయ అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని 11 కళాశాలల నుండి దాదాపు 450 మంది విద్యార్థునీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. బాలురకు10 ఈవెంట్లు, బాలికలకు 9 ఈవెంట్లు జరుగనున్నాయి. ఆఫీసర్ ఇన్చార్జి ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి. ప్రశాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## బంగారం దొంగలను ప్రతిఘటించిన మహిళ

**ఎల్.బి.నగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**
మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్ళేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను ఓ మహిళ ప్రతిఘటించింది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిటేక్టివ్ ఇన్స్పెక్టర్ గురుస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. 18వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో ఆర్కే పురం డివిజన్ అల్కాపురి రోడ్ నెంబర్ 5 లో నివాసం ఉండే వెంకటరమణి (54) ఇంట్లోకి ఓ వ్యక్తి చొరబడ్డాడు. గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి వచ్చి లోపలి నుంచి గడియపెట్టి వెంకటరమణిని చితకబాదారు. దీంతో ఆమెకు రక్తం గారి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలపాలైన ఆమె మెడలోని నానుసూత్రం, చంద్రహారంను బలవంతంగా లాక్కొనే ప్రయత్నం చేశాడు. గాయాలతో ఉన్నప్పటికీ ఆమె చోరీకి పాల్పడుతున్న అతన్ని ప్రతిఘటించి అట్టి బంగారు వస్తువులను తిరిగి ఆమె లాక్కుంది. బంగారం లాక్కోకుండా అతన్ని ప్రతిఘటించడంతోపాటు ఆమె గట్టిగా అరవడంతో గుర్తు తెలియని వ్యక్తి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చైతన్యపురి క్రైమ్ స్టాఫ్ వెంటనే స్పందించి సీసీ కెమెరాలు, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా 24గంటలలోపు దింగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. స్నేహపురి కాలనీకి చెందిన మోముల సంగమేష్(22), కామారెడ్డికి చెందిన విస్లావత్ వంశీ (16)లను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కాగా సంగమేశ్వర్ బీటెక్ పూర్తి చేసి చెడువాసనాలకు అలవాటు పడి ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ దింగతనాలకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**యాకుత్‌పుర, నవంబరు 19 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా 20వ తేదీ బుధవారం 10 నుంచి 12 గంటలు వరకు మైసమ్మ, ఫలక్‌నుమా ఓహెచ్ ఫీడర్ల పరిధులలో, ఫలక్‌నుమా,యూసుఫియన్ కాలనీ ఫీడర్ల పరిధులలో 12 నుంచి 2 గంటలు వరకు,సలాల,పీలి దర్గా, ఇంద్రానగర్,వట్టెపల్లి ఫీడర్ల పరిధులలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు సిబిడి అధికారులు తెలిపారు.చందూలాల్ బారాదరి,ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఫీడర్ల పరిధులలో 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,మోచీ కాలనీ ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్ తెలిపారు.

## ఘనంగా శ్రీభవానీరామలింగేశ్వరస్వామి కళ్యాణం



శ్రీభవానీరామలింగేశ్వరస్వామికి కళ్యాణం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ

**కీసర, నవంబరు 19, ప్రభాతవార్త:** కీసరగుట్టలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కీసరగుట్టకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో శివనామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తి ప్రవత్తులతో కొండపై ఉన్న శివలింగాల వద్ద భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. మధ్యాహ్నం కీసరగుట్ట కింద ఉన్న హుడా పార్కుతో పాటు గుట్ట పరిసర ప్రాంతాల్లో కార్తీక వనబోజనాల సందడి కనిపించింది. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డిలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## కార్తీకమాసం..భక్తులకు అన్నప్రసాదం

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా జనగాం లింగయాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకు ము ందు ఆలయంలో స్వామిని దర్శించుకొని అభిషేకాలు చేయగా సాయంత్రం కార్తీక దీపాలు వెలిగించారు. దేవాలయంలో కార్తీకం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ప్రతియేటా ఇక్కడ కార్తీకంలో విశేషపూజా కార్యక్రమాలు నిర్వహిస్తునా ్నమని ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకార ం అందించాలని ఆలయధర్మకర్త గౌరీశంకర్ కోరారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



కద్మూరులో జరుగుతున్న శివపార్వతుల కళ్యాణం దృశ్యం

**పూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త ;** పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామ శివాలయంలో మంగళవారం శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగ జరిగింది. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా చివరిరోజు వేధపండితులు శివానందం, సంపత్‌కుమార్, రాజుల మంత్రోత్సరణలు, భాజా భజంత్రీల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కనుల పండువగా జరిగింది. ముందుగా ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7గంటలనుండి స్వామివారి రథోత్సవం ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు కొడుతూ, దండకాలు వేస్తూ స్వామివారికి స్వాగతం పలుకుతూ గ్రామంలోని వీధులన్ని కలియతిప్పారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలోని గ్రామాలనుండి భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి, బిజెపి పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి మారుతీకిరణ్ బూనేటిలు వేరువేరుగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం రాత్రి పూడుగుర్తి, మిట్టకంకల్, కద్మూర్ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. దీంతో గ్రామం అంతా శివనామ స్మరణతో మార్మోగింది. విశ్రాంత ఎంఇఓ అర్క వెంకట్‌రెడ్డి, అర్క యాదిరెడ్డి, అర్క మాణిక్యరెడ్డి, అర్క సత్యనారాయణ రెడ్డిలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలకు సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## పారిశుధ్య కార్మికుడికి సన్మానం



జంగయ్యను సన్మానిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 19,(ప్రభాతవార్త):** ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని పురస్కంరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని పారిశుద్య కార్మికునికి ఘనంగ సన్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామ పంచాయితీలో పని చేస్తున్న పారిశుద్య కార్మికుడు జంగయ్యను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ శాలువాలతో సన్మాణించి అబభినందదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, వినోద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం

-టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

**కడ్తాల్, నవంబరు 19, ప్రభాత వార్త:**

భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, రాష్ట్ర గిరిజన సేవాసంఘం అధ్యక్షులు వంకాడావత్ హన్మ నాయక్‌లతో కలిసి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మాట్లా డుతూ పేదరిక నిర్మూలనకై గరీబీ హటావో, బ్యాంకులను జాతీయం చేయడం హరితవిప్లవం, అణుప్రయోగంతో ముందుకెళ్ళిందన్నారు. పేద లకు భూములు పంచడం ఘర్, ఖానా, కపడా నినాదంతో పేదల పక్షాన నిలిచిందన్నారు. ఉండడానికి ఇల్లు, బతకడానికి కనీస సౌకర్యాలు కల్పిస్తూ పేదలకు తోడుగా ఉంటూ, ఈదేశాన్ని విద్య, వైద్యం, ఉద్యోగం వ్యవసా యం, కార్మిక, ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లి దేశభద్రత విషయం లో కూడా జాగ్రత్తగా ఉంటూ కావలసిన ఆర్మీని పెంపొందించుకొని కావా ల్సిన యుద్ధసామాగ్రి సైతం తయారు చేసి శత్రు దేశానికి సవాలు విసిరిన ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరాగాంధీ. దేశంలో, రాష్ట్రంలో ఇందిరమ్మ ఆశయాల సాధనకై కాంగ్రెస్ పార్టీతో ప్రజలంతా మమేకమవుతున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంద్రమ్మ రాజ్యం దిశగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హీరో సింగ్, జహంగీర్ బాబా, రాము నాయక్, సత్యం, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, స్టాలిన్, రామకృష్ణ, జహంగీర్ అలీ, మల్లేష్, భిక్షపతి, యూసుఫ్ బాబా, యాదయ్య, తులసీరామ్ మల్లయ్య, శ్రీనివాస్, బుచ్చయ్య, రాజేందర్, భానుకిరణ్, షబ్బు, అజ్గర్ అలీ, జంగయ్య, భరత్, చెన్నయ్య, శ్రీకాంత్, శేఖర్, శ్రీను, సక్రు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## చతుర్విధ జల ప్రక్రియ టెక్నాలజీతో మెట్ట ప్రాంతాలకు ఉపయోగం

### -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** చతుర్విద జల ప్రక్రియ టెక్నాలజీతో వికారాబాద్ వంటి మెట్ట ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీఅనంతపద్మనాభ కళాశాలలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో హ ుమంతరావు వాటర్ కాన్సెప్ట్-వికారా బాద్‌లో నీటి భద్రత, మూసీనది పునరుజ్జీవనం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సునీతా రెడ్డి, ప్రముఖ పర్యావరణవేత్త కె.పురుషోత్తంరెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి, హౌజింగ్ బోర్డు మాజీ చైర్మన్ కుదుగుంట ప్రభాకర్‌రెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లా డుతూ, వికారాబాద్ జిల్లా మెట్ట ప్రాంతమని, వర్షాధార మైనర్ ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు తప్ప మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవని తెలి పారు. జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 5.88 లక్షల ఎకరాలు ఉండగా, ఇందులో ప్రాజెక్టులు, చెరువులు, బోర్లు, బావుల ద్వారా సాగునీటి వసతి లభించేది 1.57 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతుందన్నారు. కేవలం 25శాతం లోపే సాగు నీరందుతుందని పేర్కొన్నారు. మిగిలిన భూములు వర్షాధారంపైనే ఆధారపడుతాయ న్నారు. మూసి, ఈసీ, కాగ్నా నదులు ఉన్నా, ఇవి చిన్నవి. వర్షాలు కురిసినప్పుడు వానాకాలంలో మాత్రమే నీళ్ళు ప్రవహిస్తాయని, జిల్లాలోని భూములు సారవంతమైనవని, హైదరాబాద్‌కు దగ్గ రగా ఉండడంతో భూముల ధరలు కోట్లలో ఉన్నా యని తెలిపారు. డిమాండ్ ఉన్న పూలు, పండ్ల ు సాగు చేయడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొ న్నారు. కాకతీయుల కాలంలో, నిజాంల హయాంలో వ్యవసాయాభివృద్ధి కోసం చెరువుల నిర్మాణం జరిగిందని తెలిపారు. దానితో ఊరుకు చెరువుకు అనుబంధం ఏర్పడిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1311 చెరువులు, కుంటలు ఉన్నాయని, అందులో సాగునీటి సౌకర్యం ఉన్నది 1.57 ఎకరాలకు మాత్రమేనని అన్నారు.

మిగిలిన 4.31 లక్షల ఎకరాలు వర్షాధారిత పంటలేనని అన్నారు. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురవని సంవత్సరం కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని, ఒక్క ఏడాది వానలు కురవకపోయినా భూగర్భజలాలు పాతాళానికి తగ్గిపోయి సాగునీరు అందకపోవడంతో పాటు త్రాగునీటికి కూడా కష్టాలు ఉంటాయన్నారు. వికారాబాద్ జిల్లా వర్షాధార ప్రాంతమని, సారవంతమైన భూములు ఉన్నా సరైన సాగునీటి వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత డెబ్బై ఏళ్ళలో ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేసినా పూర్తిగా ఫలితాలు రాలేదని అన్నారు. కృష్ణా, గోదావరి నదులు దూరంగా ఉండడంతో మన వికారాబాద్ ప్రాంతం ఎత్తులో ఉండడంతో సాగునీటిని తీసుకురావడంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి ఈ జిల్లా ముద్దుబిడ్డ అని, వారి హయంలో జిల్లాలో కోటిపల్లి, నందివాగు, సర్పన్ పల్లి వంటి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ు నిర్మించారని గుర్తు చేశారు. వారి కృషిని రైతులు ఎప్పటికీ మరువలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి జిల్లాలోని కొంత ప్రాంతానికి నీళ్ళందించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక ల్పించారని తెలిపారు. జిల్లాలోని మిగిలిన ప్రాంతా లకు వర్షాకాలంలో కురిసే వాననీటి సంరక్షణతో జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో కరువును దూరం చేయవచ్చని, మూసీనది జన్మస్థానం మన జిల్లాలోని అనంతగిరిలో ఉందని తెలిపారు. హైదరాబాద్ నగరం దగ్గర నుండి మూసీ ప్రవా హం పెరిగినా, డ్రైనేజీ కలవడంతో మురికి కంపుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన మూసీనది పునరుజ్జీవనం ప్రాజెక్టు పూర్తయితే అద్భుతమైన ఫలితాలు వస్తా యని అన్నారు. ఏ ప్రాజెక్టు ప్రారంభించినా కొంత వ్యతిరేకత సహజమని, దీర్ఘకాలంలో వాళ్ళకు మంచి జరుగుతుందన్నారు. దీనికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. స్వర్గీయ హన ుమంతరావు సాగునీటి రంగంలో దశాబ్దాల అనుభవం ఉన్న ఇంజినీరు అని, హనుమంతరావు వాననీటి సంరక్షణకోసం రూపొందించిన చతుర్విధ జల ప్రక్రియ టెక్నాలజీ మన వికారాబాద్ లాంటి మెట్ట ప్రాంతాలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ టెక్నాలజీ పై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు సరైన వేదిక, ప్రక్రియ, ప్రణాళికలు అవసరమని ఆయన అన్నారు. ఇలాంటి సాంకేతి కత సక్సెస్ కావాలంటే రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలని, ఈ విషయంలో ప్రభుత్వంతోపాటుగా తాను వ్యక్తిగతంగా సహ కారం అందించడానికి తప్పకుండా ముందుంటా నని స్పష్టం చేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.బలరాం తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలో డిటిఆర్ నిర్వహణ చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర ం 4:30 గంటల వరకు పలుచోట్ల కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణం, సాయినగర్, టీచర ్స కాలనీ, మున్సిపల్ ఆఫీస్ ఏరియా, అంబేద్కర్‌నగర్, ఎదులాబాద్ రోడ్డు, పాత గ్రామం, డిల్లీ పబ్లిక్ స్కూల్, బుగ్గనగర్, బ్రూక్‌బాండ్‌కాలనీ, లింగాలకుంట కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ బలరాం కోరారు.

## ఫార్మసీ వారోత్సవాలు



విద్యార్థులకు రక్తపరీక్షలు చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, నవంబరు 19, ప్రభాతవార్త:** వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు నిర్వహించారు. ఫార్మసీ విభాగం డీన్ డాక్టర్ వసుధభక్షి శిబిరాన్ని ప్రారంభించారు. ఏయూలో 200 మంది విద్యార్థులతో పాటు వర్సిటీ సిబ్బందికి రక్త పరీక్షలు చేయగా గ్రూపును నిర్ధారించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, యూనిట్-1 సమన్వయకర్త డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్, విభాగం సమన్వయకర్త బి.తిరుపతి, జాతీయ ఫార్మసీ వారం సమన్వయకర్త డాక్టర్ మొహమ్మద్‌సాయిద్, డాక్టర్ సంతోషిప్రియ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు



బీరప్ప బోనాల సందర్భంగా బోనాలతో మహిళలు

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** హైతాబాద్‌లో బీరప్ప బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోతురాజుల నృత్యాలు, శివసత్తుల విన్యాసం నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా మల్లన్న ఆలయానికి వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిచి, మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో సూద యాదయ్య, చంద్రశేఖర్, శేఖర్, రాజుగౌడ్, ఆంజనేయులు, నర్సింలు, అనిల్, శివలు ఉన్నారు.

## ఝాన్సీలక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



ఝాన్సీలక్ష్మీబాయి జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

**షాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** ఝాన్సీలక్ష్మీబాయిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని నగర అధ్యక్షులు యాదయ్య, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాబాద్ శాఖ ఆధ్వర్యంలో శ్రీశక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని గద్వాల నగర కార్యదర్శి సోదరి పద్మశ్రీతో కలిసి ఘనంగా జరిపారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఝాన్సీలక్ష్మీబాయి వీరోచిత పోరాటం చేసి ఒంటిచేత్తో 14మందిని మట్టి పెట్టిన వీర వనిత అన్నారు. ఆవమె పరతంత్ర పాలన నుండి స్వేచ్ఛ భారతదేశం కోసం కలలు కన్నా వీరవనిత ఝాన్సీలక్ష్మీబాయి చెప్పారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, నగర కార్యదర్శి మధు, కిరణ్, భవదీప్, ప్రేమ్‌కుమార్, సాయికిరణ్, విష్ణు తదితరులు ఉన్నారు.

## కళాశాల భవన నిర్మాణానికి విరాళం

### దానగుణాన్ని చాటుకున్న విశ్రాంత తహసీల్దార్ సరాపు జగదీశ్వర్

**షాద్‌నగర్, నవంబరు 19 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి షాద్‌నగర్ పట్టణానికి చెందిన విశ్రాంత తహసీల్దార్ సరాపు జగదీశ్వర్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలుసుకొని విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల నిర్మాణానికి విరాళం అందజేసిన సరాపు జగదీశ్వర్‌ను అభినందించారు.

## మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు

**కీసర, నవంబరు19, ప్రభాతవార్త:** నాగారంలో మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని వివిద కాలనీలలో రూపాయలు 21 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న కౌకుట్ల చంద్రారెడ్డి

## కార్తీక వనభోజన కరపత్రాల విడుదల

**షాద్‌నగర్‌రూరల్, నవంబరు 19, (ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 24న చేపట్టబోయే కార్తీక వనభోజన మహో త్సవానికి సగర బంధువులందరూ కుటుంబ సమేతంగా తరలి రావాలని రంగారెడ్డి జిల్లా సగర సంఘం పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మర్క సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, కోశాధికారులు నగరాల నారాయణ సగర తదితరులు షాద్‌నగర్‌కు తరలి వచ్చి నియోజకవర్గ సగర బంధువులను ఆహ్వానించారు. షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీకాలనీలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరై స్థానిక సగర సంఘం సభ్యులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, కార్తీకమాసంలో నిర్వ హించే వనభోజనాలకు పురాణకాలం నుంచి ఎంతో ప్రాముఖ్యత ఉందని, సగర బంధువులందరం కలిసి ఈ వనభోజనాలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇలాంటి కార్యక్రమానికి నియోజక వర్గంనుంచి అధిక సంఖ్యలో సగరబంధువులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సగరుల ఐక్యతకు ఇలాంటి కార్య క్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్య త్తులో సహితం జిల్లా సగరసంఘం ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. సంఘంకోసం ప్రతి సగరబిడ్డ కదిలిరావాలని పిలు పునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన సగరసంఘం నాయకులను సగరసంఘం నేతలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి నవీన్‌సగర, ప్రధాన కార్యదర్శి సాయిసగర, జిల్లా యువజనసంఘం అధ్యక్షుడు రవిసగర, సంఘం నేతలు కంకల్ కృష్ణ, జగదీష్, దామోదర్, వి.మల్లేష్, రాజు, రవి, వెంకటదాస్, మణి పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

**నందిగామ నవంబరు 19 ప్రభాతవార్త :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సాక్షాత్తు అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాదం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలని నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ మండలం అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో నర్సప్పగూడకు చెందిన కావలి ప్రభాకర్‌చిట్టి దంపతులు అయ్యప్పలకు అన్నప్రసాదం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొమ్ము కృష్ణ మాట్లాడుతూ హరి హర పుత్రుడు అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అయ్యప్పని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి సుదర్శన్ గౌడ్, కావాలి కృష్ణ యాదవ్, జంగా రజనీకాంత్ , బి కృష్ణ యాదవ్ , జంగ శ్రీకాంత్, జంగర్ రాములు, కావలి జయమ్మ, కావలి చంద్రశేఖర్, శ్వేత, విశ్వనాథ్, స్వాములు రాజశేఖర్ గౌడ్, సుధాకర్, గోపి ,హేమంత్, రాజు, అజయ్, సంజీవ, గుండాల నరేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

**షాద్‌నగర్, నవంబరు 19 (ప్రభాతవార్త) :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలంగా విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, వారి జీవితాలతో చెలగాటమాడొద్దని ఏఐఎస్‌ఎఫ్ షాద్‌నగర్ ఇంచార్జి ఆకాష్ నాయక్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫీజు బకాయిల కారణంగా విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఏవిధంగా ఇబ్బంది పడుతున్నారో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక అదేవిధంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. నాలుగు రోజులు కళాశాలలు మూసివేస్తే వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం మరోసారి మాట తప్పారని అన్నారు. ఈ కారణంగా మళ్లీ కళాశాలల యాజమాన్యాలు బందు నిర్వహిస్తామని, పరీక్షలను బహిష్కరిస్తామని ప్రకటించడంతో దాని ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందన్నారు. వెంటనే విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**షాద్‌నగర్, నవంబరు 19, (ప్రభాతవార్త):** అవోపా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో 120 మంది విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా దాత ఎల్కుర్తి జగదీశ్వర్ ఆర్థిక సహకారంతో ఈ దుప్పట్లును పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి నిశాంత్ కుమార్, ఏఈవో తేజ్ కుమార్, హాస్టల్ వార్డెన్ లక్ష్మీ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందె సురేష్, అవోపా షాద్‌నగర్ అధ్యక్షుడు ఎల్కుర్తి నాగరాజు, సెక్రెటరీ శివ కార్తీక్, మనోజ్, విశ్రాంత తహసీల్దార్ సరాపు జగదీశ్వర్, ఎల్కుర్తి నారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యుడు బెజుగం రమేష్, పెంద్యాల జగదీశ్వర్, తాటి రామచంద్రుడు, యంసాని శ్రీనివాసులు, హనుమారి మురళి, ఎల్కుర్తి శ్రీనివాస్, బండారు శంకర్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటింటి కుటుంబ సర్వే



గుండెపల్లిలో సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్

**దౌల్తాబాద్, నవంబర్ 19 ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దౌల్తాబాద్ మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. సర్వేలో బాగంగా మంగళవారంరోజు మండలంలోని వివిద గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. సర్వేలో ఇంటి యజమానులు ఇచ్చే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వేతన కమిషన్‌ను అమలు చేయాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఖాజాబాబా

**ఘట్‌కేసర్, నవంబరు 19, ప్రభాతవార్త:** రైల్వేలో పెండింగ్‌లో ఉన్న 8వ వేతన కమీషన్‌ను వెంటనే అమలు చేయాలని రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజినల్ ప్రెసిడెంట్ ఖాజాబాబా డిమాండ్ చేశారు. మజ్దూర్ యూనియన్ గుర్తింపు ఎన్నికలు డిసెంబర్ 4,5 తేదీలలో ఉండటంతో మంగళవారం ఘట్‌కేసర్‌లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి కార్మికులపైన అదనపు పనిభారం తగ్గించాలని డిమాండ్‌చేశారు. సేఫ్టీ క్యాటగిరిలో పనిచేస్తున్న అన్ని విభాగాలలకు రిస్కు అలెవెన్స్ ఇవ్వాలని, ట్రాక్‌మెనులకు 8గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేయూనియన్ ఎన్నికల్లో యూనియన్ జెండా గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఘట్‌కేసర్ నుంచి వంగపల్లి వరకు ప్రచారం చేశారు. బ్రాంచీ సెక్రటరీ బొల్లెపల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎ.ప్రవీణ్‌కుమార్, వైఎస్‌చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బి.హరికృష్ణ, ఎ.శ్రీనివాస్, అన్నపూర్ణ, యూత్ కన్వీనర్ ఎస్.అనుమెగ్‌కుమార్, ఎం.వేణు, ఎం.శ్రీకాంత్, వి.అశోక్, వి.మల్లేశ్, ఎ.వెంకటస్వామి, ఎ.శ్రీనివాస్, జె.వెంకటేశ్ పాల్గొన్నారు.

## బ్లాక్‌మెయిల్ కేసులో ఇద్దరు అరెస్టు

**పెద్దేముల్, నవంబరు 19, ప్రభాతవార్త:** డబ్బుల బ్లాక్‌మెయిల్ విషయంలో యుఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకుడితో పాటు మరోకరిని అరెస్టు చేశామని, ముగ్గురు పత్రిక విలేకర్లు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తాండూరు రూరల్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ మైనర్ అమ్మాయిలను వేధిస్తున్నారని, వారిపై కేసుపెట్టకుండా చూసేందుకు, మీడియాలో వారి పేర్లు వ్రాయకుండా ఉండేందుకు రూ. 3 లక్షలు డబ్బులు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేసి, రూ. 2.50 లక్షలు తీసుకున్న కేసులో నిందితులైన ఏ1 దీపక్‌రెడ్డి (యుఎస్‌ఎప్‌ఐ విద్యార్థి నాయకుడు ) ఏ5 ఇమ్రాన్‌లను అరెస్టు చేసి వారి నుంచి రూ. 14 వేలు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇట్టి కేసులో నిర్ధారణ అయిన నిందితులు ఏ2 గౌస్, ఏ3 ముకుంద్‌రెడ్డి, ఏ4 లక్ష్మారెడ్డి (పత్రిక విలేఖర్లు) పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఈ కేసులో నిందితులైన విలేఖరులపైన, యుఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకుడిపైన జిల్లా కలెక్టరు, ఆయా సంస్థల యాజమాన్యాలకు రిపోర్టు పంపించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇంకా ఎంతమంది ఇన్వాల్వ్ అయి ఉన్నారనే విషయం పరిశోధనలో ఉందని అన్నారు. ఇలాగే ఎవరైనా బెదిరింపులకు లోబడి డబ్బు కోల్పోయిన బాధితులు ఉంటే పోలీసువారిని సంప్రతించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్ఐ గిరి సిబ్బంది ఉన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్


పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబరు 19, ప్రభాతవార్త:** గ్రామాల్లో మరుగుదొడ్లు వినియోగించుకునేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే" సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన జిల్లా అధికారులచే "వరల్డ్ టాయిలెట్ డే" కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లాలోని పారిశుద్ధ కార్మికులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువా తో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 14 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు ప్రతీ గ్రామపంచాయితీలో రోజు వారి కార్యక్రమాలు నిర్వహించాలని, మరుగుదోడ్లు ఉపయోగించాలని, లేనియెడల మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. పాఠశాలలోని, అంగన్వాడి స్కూల్స్‌లోని టాయిలెట్స్ లను డిసెంబర్ నెల చివరి వరకు పూర్తి చేయాలని అన్నారు. వీటి పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీజీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీపీఓ జయసుధ, పీఆర్ ఈఈ ఉమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, డీఎంసీఎస్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయాలి

**మాడ్గుల, నవంబరు 19,ప్రభాతవార్త:** విద్యార్థులకు ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఏవిపి నాయకులు దండు కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి విద్యావ్యవస్థ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్కు నిధులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.మంగళవారం ఒకప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాలు మారట్లేదు అన్నారు. విద్యార్థుల ఉపకార వేతనాలు రూ.7500 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పది నెలలు అవుతున్న ఇంతవరకు విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు. సకాలంలో నిధులు అందక పోవడంతో విద్యార్థులు పై తరగతులకు వెళ్ల లేకపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు

## పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని చైర్మన్‌కు వినతి


చైర్మన్ కొండల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మీనగర్ కాలనీవాసులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 19, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెముల జామాలుద్దీన్ లే అవుట్‌లో గల పార్కు స్థలాన్ని రక్షించి అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానికులు మంగళవారం చైర్మన్ కొండల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 747, 750లోని జామాలుద్దీన్ లే అవుట్ లక్ష్మీనగర్ కాలనీలో దాదాపు 1542 గజాల పార్కు స్థలం అన్యాక్రాంతం అవుతుందని దానిని కాపాడి అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరారు. చైర్మన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డిని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు అబ్బవతి నర్సింహ, సతీశ్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, దయాకర్, సత్యనారాయణ, అమర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన వంతెనకు మరమ్మత్తు పనులు చేపడతాం: చైర్మన్ కొండల్ రెడ్డి


రోడ్డులో వంతెన వద్ద కుంగిన రోడ్డును పరిశీలిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 19, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ వెంకటాపూర్‌లోని నారాయణ రావు ఛానల్ కత్వావద్ద క్రుంగిన వంతెన రోడ్డును మంగళవారం చైర్మన్ బి. కొండల్‌రెడ్డి పరిశీలించారు. వెంకటాపూర్ రోడ్డులో నారాయణ రావు ఛానల్‌పై రోడ్డులో ఉన్న వంతెన క్రిందికి క్రుంగిపోవడంతో సమాచారం తెలుసుకున్న చైర్మన్, కమిషనర్ వీరారెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. క్రుంగిన వంతెన వద్ద ప్రయాణీకులు ప్రమాదబారిన పడకుండతాత్కలికంగాసూచికబోర్డులుఏర్పాటు చేయించినట్లు తెలిపారు. చైర్మన్‌తో పాటు స్థానిక నాయకులు ఊదారి వేణుగోపాల్ ముదిరాజ్, నీరుడిశ్రీనివాస్ ముదిరాజ్‌లు సందర్శించిన వారిలో ఉన్నారు.

## మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి


ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు

**ఆమనగల్లు, నవంబరు18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఐక్యత ఫౌండేషన్ ఆయువు పోసుకుందని, పేదలకు అండగా నిలబడడమే ఐక్యత ఆశయమని ఆయన వివరించారు. ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 19 నుండి 27 వరకు ఆమనగల్లు శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నైవారి నిపుణులతో శిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్ నిర్వహిస్తున్నది. మంగళవారం శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుంకిరెడ్డి వరప్రసాద రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 9రోజులపాటుజరిగేఉచితకంటి వైద్యశిబిరాన్నిప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్,మల్లయ్య, మల్లేశ్‌నాయక్, రమేశ్‌గౌడ్, కొండల్‌యాదవ్, రమేశ్ నాయక్, కొండల్‌రెడ్డి, రఘు, యాదయ్య, శేఖర్, శ్రీపతిరవి, శ్రీను, మహేశ్, మల్లేశ్ నాయక్, కళ్యాణ్, భాస్కర్, శివ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య


నవాబ్ పేటలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు


తలకొండపల్లిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డోకురు ప్రభాకర్ రెడ్డి


ఆమనగల్లులో ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# ఇందిరా గాంధీకి ఘననివాళులు

**చేవెళ్లలలో..**

**చేవెళ్ళ,నవంబరు 19, ప్రభాతవార్త:** భారతదేశ తోలి మహిళా ప్రధాన మంత్రిగా అమూల్యమైన సేవలు అందించి దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీజయంతిని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కారక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,మాజీ సర్పంచులు మధుసూదన్‌గూప్తా, ప్రభాకర్‌రెడ్డి,ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ రాములు,పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మల్కాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,చేవెళ్ల గ్రామ నాయకులు తాళ్ల కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

**నవాబుపేటలో..**

**నవాబుపేట నవంబరు19 ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ నిరుపేదల పెన్నిదని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం ఆమె జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, ఎక్‌మాముడిలో నిర్వహిచారు.ఆమె చిత్రపటానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య,అధికార వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మీనపల్లి శివప్రసాద్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారిశేఖర్, సీనియర్ నాయకులు రఫీ, దేవయ్య, బాల్‌రెడ్డి, సంగమేశ్, వెంకట్, దయాకర్‌రెడ్డి, మల్లేశ్, శంకర్, పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

తలకొండపల్లి,నవంబరు19,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరిప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఇందిరాగాంధీ చిత్రపటంకి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, నాయకులు అంజయ్య గుప్తా హరి మోహన్ రెడ్డి మల్లేష్ రూపం శేఖర్ ఉన్నారు.

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు, నవంబరు19, ప్రభాతవార్త:** తెలంగాణ పునర్నిర్మాణం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్ అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి, దేశ పురోగతి సాధన ఇందిరమ్మ సిద్ధాంతాలు, ఆశయాలే దోహదపడుతాయమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం రాష్టాల కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశాభివృద్ధిలో కీలక పాత్రలు పోషిస్తున్నాయని, దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరమ్మ ఇచ్చిన స్ఫూర్తితోనే నేడు అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. నవంబర్ 19 ఇందిరమ్మ జయంతి పురస్కరించుకుని మంగళవారం మండల, పట్టణ కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈసంధర్భంగా పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, నాయకులు, కార్యకర్తలు ఎంఏ ఖలీల్, వస్పుల శ్రీశైలం, ఎంఏ అలీమ్, వస్పుల శ్రీకాంత్, ఖాదర్, కరీమ్, కృష్ణానాయక్, రహీమ్, గాజుల సురేష్, దశరథం, షర్ఫోద్దీన్, ఖాదర్‌ఖాద్రి, అప్పం శ్రీను, దేవరశెట్టి మహేశ్,శేఖర్‌గౌడ్,ఫరీద్,హరిలాల్,కుమార్‌గౌడ్,రఫీ,జహంగీర్, శ్రీనునాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఇబ్రహీంపట్నంలో..**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, నవంబరు 19, ప్రభాతవార్త :** దేశంలో పేద రిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లుపంపిణీచేశారు. కార్యక్రమం అధ్యక్షకార్యదర్శులు భాషయ్య, రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో మంచాల మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కావలి శ్రీనివాస్, శ్రీకాంత్, మండల నాయకులు గుడిమల్ల చంద్రయ్య, కిసాన్ సేల్ అధ్యక్షులు కావాలి బుగ్గరాములు, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, లక్ష్మణ్ నాయక్, నాయకులు కంబాలపల్లి బుగ్గ రాములు, బుట్టి కృష్ణ, అంతటి రాజు సాతిరి ఎల్లెష్, మారసురేష్, చీమల కాంతికుమార్, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

**షాద్‌నగర్‌లో..**

**షాద్‌నగర్, నవంబరు 19 (ప్రభాతవార్త) :** భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని, ఆమె రాజకీయ,వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు స్ఫూర్తిదాయకమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలోని కేశంపేట రోడ్డులో గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలోఎన్నోవిప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. బ్యాంకుల జాతీయకరణ, జమిందారీ వ్యవస్థ రద్దు గరీబీ హటావో వంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, బాబర్ ఖాన్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, జంగ నర్సింలు, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, ఇబ్రహీం, దంగు శ్రీనివాస్ యాదవ్, సర్వర్ పాష, మురళీ మోహన్ (అప్పి), జాంగారి రవి, ఎలికట్ట శ్రీశైలం, ఖదీర్, కుప్పునూరి ప్రవీణ్, నలమోని శ్రీధర్, సింగారం దర్శన్, మాధవులు, దిలీప్ కుమార్, ముబారక్, దేవగిరి నవీన్, అర్జున్ లక్ష్మణ్, అన్వర్, సక్రు నాయక్, మన్నె రవి, చిన్న, మార్గం రాజేష్, జాంగారి జంగయ్య, తుప్పరి శేఖర్, కృష్ణ, వెంకటేష్, అశోక్, లంకాల రఘు గౌడ్, రవికుమార్, క్యూసెట్ శ్రీను, మానపాటి ప్రదీప్ కుమార్, కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్, ఇందిరాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం**

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ అందించిన సేవలు మరువలేనివని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ పవర్‌గ్రిడ్ సమీపంలో మంగళవారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలోమాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతిని నిర్వహించారు.

ఈసందర్భంగా బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిరుపేదల శ్రేయస్సు కోసం ఇందిరాగాంధీ నిరంతరం కృషి చేశారని ఆమెపేరుతో దివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇందిరమ్మ, ఇందిరక్రాంతిపథకం, ఇందిరమ్మఇళ్ల పథకాలను అమలు చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నానావత్ సురేశ్‌నాయక్, నాయకులు వేముల పరమేశ్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్,

# బలవంత భూ సేకరణ ఫలితమే లగచర్ల దాడులు


పోలీస్ లు అరెస్టు చేసిన సిపిఎం నాయకులు.

**బొంరాస్‌పేట్,నవంబరు 19,ప్రభాతవార్త :** 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు నష్టం చేసే విధంగా భూ సేకరణ లో అనుసరిస్తున్న విధానం ఫలితం లగచర్ల సంఘటన అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు, మంగళవారం లగచర్ల బాధిత కుటుంబాలను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ ధర్మనాయక్ ఆర్.శ్రీరామ్‌నాయక్‌లు రాష్ట్ర బృందం పరమర్శించడానికి వెళుతున్న వారిని టుంకిమెట్లలో అరెస్టు చేసి బొమ్మరాస్‌పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఆర్.వెంకట్ రాములు, మూడ్ శోభన్, ఆర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం భూ సేకరణ విధానం మార్పు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు శాంతి యుత ఆందోళన నిర్వహించాలి తప్ప అధికారులుపై భౌతిక దాడి సమర్థనీయం కాదు, అని దాడిని ఖండిస్తుంది అన్నారు. భూమి లేని వారు ఉద్యమంలో ఉన్న రంటు అధికారులు వాదన పసలేనిది. 2013 భూ సేకరణ చట్టంలో వ్యవసాయ కార్మికులు, ప్రజలు నిర్వాసితులే అని పార్లమెంటు చేసిన చట్టం స్పష్టం చేసింది అని అన్నారు. ఫార్మా కంపెనీలు భూ సేకరణ లో ఆ ప్రాంతం ప్రజల అభిప్రాయం అతి ముఖ్యమైన విషయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం బలవంతం భూ సేకరణ చేస్తున్నారు. గ్రామ సభలు, ప్రజా అభిప్రాయం సభలు పేరుకు మాత్రమే నిర్వహించి ప్రజల అభ్యంతరాలు కలం పోటుతో ప్రక్కనపెడితే రైతులు భూములు కోల్పోయి జీవనం కోల్పోతున్నారు అని అన్నారు.

లగచర్ల సంఘటన ఆధారంగా రైతులపై తప్పుడు కేసులలో ఇరికించి ఉద్యమంనీరుగార్చే ప్రయత్నాలు ప్రభుత్వం మానుకొని, రైతులు, రైతు సంఘాలు, రాజకీయపార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి సమగ్ర భూ సేకరణ విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కార్యదర్శి వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, శ్రీనివాస్, గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మహేందర్, రైతు సంఘం నాయకులు సత్తయ్య, రఘురాం, మల్లేష్, శేఖర్ పాల్గొన్నారు.

# నిందితులను అరెస్ట్ చేయాలి -మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

-మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచన

**చేవెళ్ళ, నవంబరు 19, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్


రాధ బాలక్రిష్ణా ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి

పార్సిరాధ బాలక్రిష్ణా ఇంట్లో ఆదివారం రాత్రి బంగారం,నగదును చోరీ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం శంకర్‌పల్లిలోని కౌన్సిలర్ పార్సిరాధ బాలక్రిష్ణా ఇంటికివెళ్లి మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు.మోహందీ ఫంక్షన్‌లో సుమారు రెండు కిలోల బంగారం, 80 తులాల వెండి, రెండు న్నరలక్షలరూపాయల నగదు చోరీకి గురైందని బాధితులు మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డికి వివరించారు. శంకర్‌పల్లిలో జరిగిన చోరీ వివరాలను శంషాబాద్ డిసిసి శ్రీనివాస్‌తో మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. నిందితులను వెంటనే అరెస్ట్‌చేయాలని పోలీసులను ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి కేసును త్వరగా ఛేదించాలని సూచించారు.

పెళ్లివేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, త్వరలోనేదొంగలు దొరుకుతారని, న్యాయంజరుగుత౦ందన్నారు. బాధిత కుటుంబీ కులను మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓదార్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధత్యక్షుడు గండిచర్ల గోవర్ధన్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్‌శశధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకట్‌రామరెడ్డి,మాజీ జడ్పిటిసిలు నారా యణ, మానిక్‌రెడ్డి,విఠలయ్య, సీనియం నాయకులు మహేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్,గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో చిల్కూర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ప్రిన్సిపాల్ శౌర్యరాజు,
విద్యార్థులను సన్మానించిన పేరెంట్స్ కమిటి చైర్మన్ బేగరి రాజు

**మొయినాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళశాల విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతీభను కనబరిచారు,విద్యార్థులను, ఇన్‌చార్జ్ పాఠశాల, కళశాల ప్రన్సిపాల్ శౌర్య రాజు, మంచి ప్రతీభను కనబరిచిన విద్యార్థులను సన్మానించిన గురుకుల పేరెంట్ కమిటి చైర్మెన్ బేగరి రాజు, మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు గురుకులాల 10వ జోనల్ క్రీడా పోటీలు వికారాబాద్ జిల్లాలో నిర్వహించారు, ఈ క్రీడల్లో గురుకులాల పాఠశాల నుండి ఎంతో మంది విద్యార్థులు పోటి పడ్డారు, జోనల్లో క్రీడా పోటీల్లో చిల్కూర్ బాలుర పాఠశాల విద్యార్థులు మంచి ప్రదర్శనను కనబరిచారు, అండర్ 14 క్యారమ్స్‌మొదటి స్థానం, అండర్ 17 విభాగంలో ద్వితీయ స్థానం, చెస్, ప్రథమ స్థానం, టెన్నికాయిట్, ప్రథమ స్థానం, అండర్ 19 విభాగంలో టెన్నికాయిట్ ప్రథమ స్థానం, పుట్‌బాల్‌లో ద్వితియ స్థానం, 100మీటర్ రన్నింగ్‌లో ప్రథమస్థానం, 200 మీటర్స్ ద్వితియ స్థానం, 100 మీటర్స్ రీలే, ద్వితియ స్థానం,1500 మీటర్ల పరుగు పందెంలో ద్వితియ స్థానం, హైజంప్‌లో ద్వితియ స్థానం, లు సాధించి చిల్కూర్ గురుకుల విద్యార్థులు 10వ సాంఘీక సంక్షేమ గురుకుల జోనల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శనను కబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు, ఈసందర్భంగా విద్యార్థులందరిని ఎంతో సంతోషంగా అభినందించారు, ఇంకా ఉన్నతస్థాయికి వెల్లాలని అన్నారు, ఈ సందర్భంగా విద్యార్థుల క్రీడాపోటీల్లో చిల్కూర్‌కు జోనల్‌లో ఎక్కువ బహు మతులు గెలుచుకొనిపాఠశాలకు మంచి పేరుత తీసుకోచ్చారని క్రీడల్లో పాల్గోన విద్యార్థులకు గురుకుల విద్యార్థుల పేరెంట్స కమిటి కార్యాదర్శి బేగరి రాజు, ఆయనే స్వయంగా విద్యార్థులకు సన్మాణించి భవిషత్‌లో ఇంకా బాగా హర్డ్ వర్క్ చేసి జాతీయ స్థాయిల్లో కూడ అదేవిదంగా ఎదగాలన్నారు, విద్యార్థులు స్టూడెంట్ దశలో విద్యాతోపాటు అన్ని క్రీడలు అన్ని రంగాల్లో రానించినప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు, పెరిగేవయస్సులో క్రీడలు శారీరకంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతో మేలుచేస్తాయన్నారు, ఇంకా క్రీడల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, దానికి కోసం పేరెంట్ కమిటి తరుపున మేము మా వంతు బాధ్యతనిర్వహిస్తామని విద్యార్థులకు హామీఇచ్చారు, కార్యాక్రమంలో చిల్కూర్ గురుకుల పాఠశాల ఉపద్యాయులు, వైస్‌ప్రిన్సిపాల్ దామోదర్‌గౌడ్, పిడి. ఆదిబాబు, పీఈటి గురువయ్య, క్రికేట్ కోచ్ విష్ణుకాంత్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్, పండారి, సునీత , లక్ష్మణరావు, రమేష్ పాల్గోన్నారు,

## సిసి రోడ్డు పనులల్లో నాణ్యత పాటించాలి
-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచన


సిసి రోడ్డు పనులను పరిశిలించిన చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ,నవంబరు 19, ప్రభాతవార్త:** సిసి రోడ్డు పనులల్లో నాణ్యతను పాటించాలని, రోడ్డు పనులను నాణ్యతగా నిర్మించకుంటే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు .మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రోడ్డు పనులల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని, గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు కారక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్‌దేవర వెంకట్‌రెడ్డి, మజీ సర్పంచులు మధుసూదన్‌గూప్తా,ప్రభాకర్‌రెడ్డి,ఆగిరెడ్డి,చేవెళ్లమార్కెట్ కమిటివైస్ ఛైర్మన్ రాములు,చేవెళ్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగియాదయ్య పాల్గోన్నారు.

## బాలికలకు మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణ



విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు.

**బొంరాస్ పేట్, నవంబరు 19,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఆదేశాల ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్ లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇవ్వడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిలాల్ ఆధ్వర్యంలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు ఆత్మ రక్షణ కొరకు శిక్షణ ఇచ్చారు. సమాజంలో తమకు తాము సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలు,యుపిఎస్ ల యందు మూడు నెలల పాటుగా ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం కోరకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందులోభాగంగా పాఠశాలలో బాలికలకు ప్రత్యేకంగా ఆకతాయిల నుండి తమకు తాము రక్షణ కల్పించుకోవడానికి కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం.ప్రశాంత్, బాకారం మల్లయ్య, పి.నర్సింహులు, పీడీ పి.గోపాల్, రాజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకారం వేతనాలు విడుదల చేయాలి

మాడ్గుల, నవంబరు19,ప్రభాతవార్త: విద్యార్థులకు ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఏవిపి నాయకులు దండు కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి విద్యావ్యవస్థ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్కు నిధులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాలు మారట్లేదు అన్నారు. విద్యార్థుల ఉపకార వేతనాలు రూ.7500 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పది నెలలు అవుతున్న ఇంతవరకు విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు. సకాలంలో నిధులు అందక పోవడంతో విద్యార్థులు పై తరగతులకు వెళ్ల లేకపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు